# మోక్షం

[illegible]

నా కిచ్చిన గవర్నమెంటు బంగళాకు సరిగ్గా ఈశాన్య దిశలో ఎత్తయిన జాగాలో బొక్కి షెడ్డులోనున్న, ఆషా యిండస్ట్రీస్‌కి మధ్యలో ఒక ముళ్ళ తీగల కంచె వుండేది ఈ కంచె చాలచోట్ల తెగిపోయింది. కొత్తగా యింట్లో దిగిన నేను ఆ షెడ్డు నించి వచ్చే ధ్వనులకు రెండు రోజులకే విసిగి పోయాను అందుకే కామోసు అటువేపు నించి వచ్చిన మనుమలంటే ఒకవిధమైన అసూయ యేర్పడింది. ఉదయం, సాయంత్రం ఒక ముసలాడు మా యింటి ప్రక్కనించే వెళ్ళేవాడు. వాడి వెనుకను ఒక ఘూర్కా ప్లాస్టిక్ బాల్చీ పట్టుకుని కదిలేవాడు. ఈ ముసలాడు గట్టిగా వాగకపోతే నడవ లేడేమో? నా కేంటో వీడు కదులుతుంటే ఆ బొక్కి షెడ్డే మా యింటి వేపు కదలినట్టు అనిపించేది. మాట కలిపితే అంటుకుంటాడేమోనని తప్పించుకునే తిరిగాను ఒకనాటి ఉదయం వాడే మా యింటి తలుపు తట్టాడు మీ గార్డెన్‌లో నున్న కొళాయి దగ్గర స్నానం చేసి ఒక బాల్చీ నీరు తీసుకుంటే మీ కభ్యంతరమా అని స్వచ్ఛమైన మర్యాదైన యింగ్లీషులో అడిగాడు

"అభ్యంతరం లేదు" అని, 'మీ యిండస్ట్రీ దగ్గర కొళాయి లేదా?" అని అడిగాను. లేదు అని చెప్పే బదులు అన్నాడు.

"నా కనీస అవసరం నీరు. కొళాయి కోసం అధికారుల దగ్గరకు తిరిగి విసిగి ఒక సామెత వాడికి వినపడేటట్టు అరిచాను."

"ఏమిటా సామెత?" అని అడగకుండా వుండలేక పోయాను!

"అధికారికి ముందు చూపు లేకపోతే చచ్చింది మనం నీరు ఆ యెత్తుకు యెక్క దంటున్నాడు

"మీ పేరు?'

"విశ్వంభర భట్" అన్నాడు

ఆ స్నానం ఒక అరగంట పట్టింది ఈ అర గంటలో గంగ స్తుతితో మొదలిడి గాయత్రీ మంత్రం వరకు స్వచ్ఛమైన స్వరంతో సాగింది.

"మంచి అలవాటు చేసారని " రెండో రోజు యిలా జరిగాక మా ఆవిడ అంది ఈ మాట విన్నాడేమోనన్న అనుమానం వేసినట్టు మూడో రోజు నించి రాలేదు ఇదివరకు వెళ్ళే మిగతా క్వార్టర్స్ వేపు వెళ్ళిపోయాడు అలా వెళ్ళిపోతూ ఒకసారి యేదో చెప్పదలచు కున్నట్టు మా యింటి ముందు ఆగి కదిలేవాడు ముఖం కనిపిస్తే ఒక అరగంట స్నానమో, ఒక అరగంట లెక్చరో వినే ఓపికలేక, దొంగచాటుగా వాడిని చూసి తప్పించుకునే వాడ్ని

గొంతుక వినగానే కొన్ని గజాల దూరంలో భట్ వున్నాడని పోల్చుకునే వాడిని. ఏదో చెప్పడానికే అలా అగుతున్నాడని అనిపించింది. బహుశః యీ వయసులో తను యిలా కేక లేసుకుంటూ, యెండనక వాననక కడుపు కోసం కష్టపడవలసిన అవసరం యెందు కొచ్చిందో చెప్పుకుంటాడేమోననిపించి ఒకరోజు తనకు యెదురెళ్ళి నిల్చున్నాను నన్ను చూడగానే పెరటనున్న నా పూలతోటలో వున్న తులసి మొక్కను చూపిస్తూ–

"ఆ తులసి మొక్కను పూజ చేస్తున్న దెవరు?"

"మా అమ్మ" అన్నాను.

"సౌభాగ్యం సంతతం దేవి– ధన ధాన్యంచమే సదా, ఆరోగ్యం, శోకశమనం, కురుమే మాధవ ప్రియే" అని శ్లోకం వర్ణించి తులసి ఆకులు పది రోజూ తింటే ఆరోగ్యానికి మంచిదని చెప్పాడు.

ఇంకా అక్కడ నిల్చుంటే తులసి జలంధరుల చరిత్ర చెప్పుక కూర్చుంటాడని కదలితే–

"మీ అమ్మగారితో మాటాడవచ్చా?"

ఆ మాటల్లోనైనా తన గురించి చెప్పుకుంటాడేమోనని యింట్లోనికి తీసుక వెళ్ళాను గోడనున్న వెంకటేశ్వరస్వామి పటానికి "బాలాజీ' అంటూ మొక్కాడు నేను లోన గదిలోనికి వెళ్ళి మా అమ్మతో –

"ఆ భట్టు నిన్ను చూస్తా నంటున్నాడు."

"ఎవడ్రా అతను?

"అతను అదిగో ఆ ఆషా యిండ్రస్ట్రీసులో మేనేజరుగా పని చేస్తున్నాడు అతనూ కాపలాకాసే ఘూర్కా అందులో నే బస."

"పెళ్ళాం పిల్లలు?"

'అదేదో నివ్వే అడుగు "

మా అమ్మవచ్చి చాటుగా నిల్చోగానే కూర్చున్న భట్ లేచి నమస్కరించి–

"పెరట తులసి పూజ చేస్తున్నారు ఎంతో పుణ్యం యీ యింటివాళ్ళకు సంపాదించి పెడుతున్నారు ఒక్కడేనా కొడుకు?"

'వాడొక్కడే నా సంతానం."

'చాలా శ్రమపడి పైకితెచ్చినందుకు మీరంటే యెంత భక్తితో వున్నారో చూస్తే ముచ్చటేస్తున్నది." నిల్చున్న నావేపు చూస్తూ

"నేనేం శ్రమ పడలేదు వాళ్ళ నాన్నకీ వాడు హెచ్చు శ్రమ యివ్వలేదు చదువుతూనే ఆర్జించుకుని యిలా అంచెలమీద పైకొచ్చాడు."


'పుణ్యం చేసుకున్న వాళ్ళను దర్శించితే పాపం కొంత కడిగేసు కుంటామని మిమ్మల్ని చూడడానికి వచ్చాను. వస్తాను" అని నమస్కరించి తన గురించి యేమి అడుగుతారేమోనన్నట్టు బయటకు వచ్చేసాడు వీళ్ళద్దరికీ మధ్య నేను దుబాషి నయ్యాను.

రాను రాను ఇతని గురించి తెలుసుకోవాలన్న నా తాపత్రయానికి, కారణం లేకపోలేదు ఇతను సంస్కృతం, యింగ్లీషులో అపారమైన కృషి చేసాడని, అతను షేక్స్‌పియర్ దగ్గర నించి ఇలియట్ వరకూ, ఋగ్వేదం నించి సౌందర్య లహరి వరకూ నిల్చున్నపాటున వల్లించ గలుగుతున్నాడు. ఇతను యే ప్రొఫెసర్‌గా పనిచేసి, యేదో గొప్ప ఘోరాన్ని భరించలేక యీ మారుమూలలో ,యిలా చేరుకున్నాడని పించింది ఎదుటివాళ్ళ విషయాలన్నీ తనకు కావాలి తన విషయం యినప్పెట్టెలో దాచుకున్నట్టు యేదీ చెప్పడం లేదు

ఇలాంటి పరిస్థితిలో గవర్నమెంటు వాళ్ళు ముళ్ళకంచె లాభంలేదని ఆరడుగుల గోడ కట్టడానికి పునాదులు తవ్వారు. భట్టు గెంత లేనంతగా వారం రోజులకే గోడ లేచిపోయింది. చుట్టూ తిరిగివస్తే నా యిల్లు ఫ్యాక్టరీకి కిలోమీటరు దూరం వుంటుంది. అందుకే ఘూర్ఖా బహదూర్ గోడగెంతి వచ్చాడు ఒక వారం. వాడు నీరు పట్టుకుంటున్నప్పుడు ఒకనాడు భట్ గురించి అడిగాను

"మేం యిద్దరం ఒక గదిలోనే వుంటాం కానీ అతని గురించి నాకేం చెప్పలేదు తెలీదు' అన్నాడు

పెళ్ళాం పిల్లల గురించి తెలుసుకోవటం గానీ, ఏదైనా ఫోటో యైనా చూసావా? ఉత్తరాలు రావచ్చు కదా!



పువ్వుల రథం
మంతెన విజయలక్ష్మి
విజయవాడ

'అదేం లేదు" అన్నాడు అబద్ధం యెరగని బహదూర్

గోడ లేచిపోయింది ఒక వుదయమే "రావుజీ' అని కేకలు వినిపిస్తున్నయి. అది భట్ గొంతుకని పోల్చి నా పెరటి తోటకు అనుపనివున్న గోడ దగ్గరకు వెళ్లాను.

"బహదూర్‌కి జ్వరం. చుట్టూ తిరిగి రాలేను. ఒక బకెట్ నీరు యెలాగైనా గోడమీద నించి యిటు ప్రక్క మెల్లగా పొయ్యగలవా? అలా పోస్తుంటే స్నానం చేసి పూజ చేసుకుంటాను "

మాటాడకుండా అలా పోస్తుంటే భట్ స్నానం చేస్తూ కమ్మని స్వరంతో నవగ్రహ స్తోత్రం చేస్తున్నాడు ఒకటి కాదు రెండు బకెట్లు ఆ స్వరం వినడానికే పోసాను ఇతనిలో నిష్ఠ నియమాన్ని చూసి నాలో ఒక వూహ మెసిలింది

రోజూ కేక వెయ్యండి నా దగ్గరున్న రబ్బరు గొట్టం కొలాయికి తగిలించి గోడపై నించి విసురుతాను రోజూ మీక్కావలసినంత నీరు పట్టుకోండి '

నీలాంటి ధర్మాత్ముని వంశంలో బిడ్డగా వచ్చే జన్మలో పుడతానులే' అన్నాడు

ఇలా కేక కోసం వేచి వుండటం నాకు అలవాటై పోయింది దీనివలన నాకు మేలు కూడా కలిగింది ఇదివరకు కాస్త ఆలస్యంగా లేస్తున్న వాడిని ఉషస్సమయానికే లేచిపోయి పెరటి వరండాలో కూర్చునే వాడిని ఆ లేత వెలుతుర్లో కదిలే చిన్న పక్షులు, వాటి సరాగాలు, చిరు గాలికి కదిలే ఆకులూ, పూల భంగిమలు... యివన్నీ చూస్తుంటే ముందు రోజు పనిలోని చికాకులు జీవితంలో విసవిసలు అన్నీ సమసి పోయేవి మనసు మళ్లీ కడిగిన పలకలా మెరిసేది


ఓ పదిహేను రోజులనాడే ఆ వుదయమే భట్ గొంతుక బదులు బహదూర్ గొంతుకవినిపించింది 'రావుజీ' భట్‌జీ మంచం రాత్రి నుంచీ దిగలేదు. మిమ్మల్ని అర్జంటుగా రమ్మంటున్నారు "

గబగబ స్కూటర్‌మీద చుట్టూ తిరిగి ఆషా యిండస్ట్రీస్ దగ్గరకు వెళ్లాను షెడ్ మూసివుంది బయట ఒక రేకులు కప్పిన గదిలో మంచంమీద భట్ పడివున్నాడు. అసలే యెముకలపోగు. ముడతలుపడ్డ ముఖంలో కళ్లు, గొంతుకే ప్రధానంగా వుండేవి. ఇప్పుడా కళ్లు సగానికి కృంగినట్లు కనిపించాయి గొంతుకలో యిదివరకున్న ధాటీ లేదు

"డాక్టరును తెస్తాను ' అన్నాను.

'వద్దు" అని సైగ చేసాడు బహదూర్‌కి సైగచేసి అతని మంచం దగ్గరలో కుర్చీ వెయ్యించుకుని నన్ను కూర్చోమన్నాడు

నాకో వుత్తరం రాసిపెట్టు నా చేతితో రాసే శక్తి లేదు '



## దీపావళి కథలపై వ్యాస రచన పోటీలో మూడవ బహుమతి రు. 100/-పొందిన వ్యాసం

# కథలో జీవం - కథనంలో ప్రత్యేకత

దీపావళి కథల పోటీలో బహుమతి పొందిన ఆరు కథలలో నా దృష్టిలో అగ్రస్థానానికి అర్హమైనది "బుద్ధుడు పుట్టిన భూమిలో" అనే కథ. ఈ కథలో జీవం ఉంది. కథనంలో ప్రత్యేకత వుంది. మానవత్వపు విలువలను మరచి, దయా దాక్షిణ్యాలను విడనాడి కర్కశంగా ప్రవర్తించే అనేకమందికి యీ కథ కనువిప్పు కాగలదు. ఈ కథలోని యితి వృత్తం చాలా సున్నితమైనదే కాక సందేశాత్మకమైనది. మూగజీవుల ఎడల కరుణను, ఆత్మీయతను కలిగి వుండాలే తప్ప ఆచారాల పేరిట, సంప్రదాయాల చాటున వాటిని బలిగొనడం అమానుషం అని ప్రబోధించే యీ కథలోని రావుడి పాత్ర ఔన్నత్యము హిమాలయ శిఖరాలను తలపింపచేస్తుంది.

మనిషికి. మనిషికి మధ్య అనుబంధానికి అర్థాలే మారిపోతున్న యీ రోజుల్లో కేవలం పెంచిన ధర్మానికి కట్టుబడి, అమ్మకాని ఆడదానిలో తన తల్లిని తనివితీరా చూసుకుంటూ తృప్తి పొందడమే కాకుండా, ఆ తల్లి ప్రాణాలు కాపాడి, స్వంత తల్లిని చివరి క్షణాల్లో దర్శించలేని ఓ త్యాగమయుడి కథ "ఆ తృప్తి చాలు సామీ!". ఓబులేసు త్యాగం హృదయాలను కరిగించి కన్నీరు కురిపిస్తుంది. హృదయపుటంచులను తాకి రసానుభూతిని రేకెత్తించిన యీ కథ ద్వితీయ స్థానానికి అర్హమైనది.

"బరువు - బాధ్యత" కథ యీనాటి సమాజంలోని అనేక కుటుంబాలకు, అందులోని వ్యక్తుల మనస్తత్వాలకు చక్కని చిత్రీకరణ. బాధ్యత అనేది ఎవరికి వారు గ్రహించాలి తప్ప యితరుల ప్రమేయంతో సమస్యలు వక్ర మార్గాలు పట్టే అవకాశం వుంది. ఈ కథలో బరువు - బాధ్యతల మధ్య నలిగిపోయిన మధ్య తరగతి మనిషిగా చిత్రింపబడిన శివరామయ్య పాత్రలో సహజత్వం వుంది, సన్నిహితం వుంది. అందుకే యీ కథకు తృతీయస్థానం యిస్తున్నాను.

నాలుగవ స్థానానికి,అర్హమైన కథ "మాయ"లో ఒక చక్కని నీతి, వేదాంతసారం యిమిడివుంది. సుఖము - కోరిక - విరక్తి యివన్నీ మనిషిని వెంటాడే బలహీనతలు. అరిషడ్వర్గాలకు అతీతమైన స్థాయికి మనసు ఎదగ గలిగితే ఆ మనిషి ఉన్నతుడు క్రిందే లెక్క. అది లేనివాడు "వంశీ"లాగ శ్మశాన వైరాగ్యం అనుభవించక తప్పదు, సుఖాలకై ఆరాటం తప్పదు.

ఆస్తి, అంతస్తులతో మనిషి సుఖపడగలడు అనటంలో పూర్తి యదార్థం లేదు. మానసికంగా తృప్తి లేని మనిషి ఎంత ఐశ్వర్యాన్ని అనుభవిస్తున్నా, అతని మనస్సు మాత్రం ఏదో వెలితిని అనుభవిస్తూనే వుంటుంది. పట్టాభిగారు పెద్ద కొడుకు దగ్గరే తృప్తి పడగలిగాడు అంటే యీ నిజం కారణం అని చాటిచెప్పే కథ "శిఖరం మీద"కు అయిదవస్థానం యిస్తున్నాను.

ఈ రోజుల్లో రక్త సంబంధీకులమధ్య కరువైపోతున్న ఆప్యాయతలకు, ఆదరణకు యీ కథలో ("నామకరణం") చక్కని రూపం కల్పించారు. కామేశ్వరమ్మ పొందుతున్న గౌరవాలు, ఆవిడ పెద్దరికానికి అన్ని తరాల వారిచ్చే స్థానం మనస్సును ఆహ్లాదపరుస్తుంది. మనస్సు మంచిది కావాలే కాని ఆ మనిషి పొందే గౌరవ ప్రశంసలకు లోటుండదు అని చాటి చెప్పే యీ "నామకరణం" కథకు ఆరవస్థానం యిస్తున్నాను.

ఇ. టి. రామారావు

## మోక్షం

బహదూర్ కాగితం కలం అందిచ్చాడు. భట్ మెల్లగా ఆగి ఆగి యింగ్లీషులో చెప్తుంటే రాస్తున్నాను.

"రామప్రసాద్‌కి,

చచ్చిపోయే ముందు నీకు నా దస్తూరితో ఉత్తరం రాద్దామన్న నా కోరిక నెరవేర లేదు. ఒక సన్మార్గుడైన రావుజీ దస్తూరితో నీకీ వుత్తరం రాయించాను.

నీ అమ్మ నీ ఐదేళ్ళప్పుడు గతించింది. అమ్మ-నాన్న నేనే అయి నిన్ను సంఘం మెచ్చిన మనిషిగా చేద్దామని అన్ని బాధలను ఓర్చాను. ఈ నా త్యాగానికి ప్రతిఫలంగా నేనొక్కటే అడిగాను. నా మతం నన్ను గమ్యానికి మోసుకు వెళ్ళే వాహనం లాంటిది. విశ్వాసం యీ వాహనానికి పెట్రోలు లాంటిది. అందుకే పిండం పెట్టినప్పుడు ముందు మూడు తరాలను జ్ఞప్తికి చేసుకుంటాం. ఈ నా నమ్మకం వమ్ము చెయ్యొద్దన్నాను. ఎంత బ్రతిమాలినా తలకొట్టుకున్నా నీ మాట నీదే నన్నావు. అన్యమతం పిల్లను నా ప్రమేయం లేకుండా యెంచుకుని పెళ్ళి చేసుకున్నావు. ఉల్లిపాయ తినటం యెరుగని నాచేత యేమేమేటి తినిపించాలని చూసావో?

నేను నిన్ను వదిలి వస్తుంటే-

"పిచ్చి" అని గొణిగావు. నీ కది పిచ్చి, నా కది పట్టుదల. అది వదలితే నేను వెన్న ముద్దలా కరిగి నామరూపాలు లేకుండా పోతాను.

ఈ రావుజీ స్వయం కృషి వలన పైకి వచ్చినవాడు. అయినా తల్లిని యెంతగా గౌరవిస్తున్నాడో? ఆ యింట్లో కాలు పెట్టే భక్తి భావం కలుగుతుంది. ఈ సాంప్రదాయం తెగిపోకుండా కాపాడుతూ వస్తున్నాడు.

నేను కళ్ళు మూస్తే యెవరికి యెవరు? నా చితిని నా క్రింద సేవ చేసిన బహదూర్ గానీ నాలో మానవత్వం మీద పోయిన నమ్మకాన్ని మళ్ళీ తెప్పించిన రావుజీగానీ.... వెళిగిస్తే.... నా కర్మ పరిపక్వం జెందుతుంది...."

చెప్పటం సరి. భట్ మెల్లగా సంతకం పెట్టాడు. ఇది చెప్పడానికి అలసి పోయాడు. తరవాత యెడ్రసు యిలా ఆగి ఆగి చెప్పాడు.

"రామ్ ప్రసాద్ భట్, ఐ. ఎ. ఎస్.,

కలక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్,

ఆగ్రా."

నేను ఓ క్షణం ఆగి వుత్తరం చివర జాగాలో రాస్తున్నాను.

"ఏమిటి యింకా రాస్తున్నారు?" అని అడిగాడు భట్. నేను రాసింది యిలా గట్టిగా చదివి వినిపించాను....

"పి. ఎస్. శ్రీరామ్ ప్రసాద్‌గారికి-

నేను మీలాగే మతాంతర వివాహం చేసుకున్నాను. మా అమ్మ నాపై ఆధారపడకుండా మా నాన్నగారు చాలా వదలి పోయారు. ఆమె కాదన్న పెళ్ళి నేను చేసుకున్నా ఒకరోజు మా యింట్లో తనంతట తానే కాలుపెట్టి,

"నా కొడుకు దగ్గరుంటేనే నాకు మోక్షం." అంది. మా ఆవిడ ఆమెను స్వంత తల్లికన్నా మిన్నగా చూసుకోడానికి కారణం మా అమ్మ చూపించిన యీ ఔదార్యమే.

రావ్"

విశ్వంభర భట్ కళ్ళు నిలబెట్టి రావుజీ వేపు చూసాడు. ఏదో పొరపాటు చేసిన వానిగా బాధతో కళ్ళల్లో నీరు కారాయి. □

చుండ్రు*చుండ్రు
బఫానిల్®
చుండ్రునివారిణి
సుదర్శన్ ఫార్మా
అశోక్‌నగర్
విజయవాడ-3
చుండ్రు*చుండ్రు